GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : సోమవారం-జనవరి 08-2024 పేజీలు : 3

కేటిఆర్ ఆధ్వర్యంలో గెలుపే లక్ష్యంగా

- పార్లమెంటరీ రివ్యూ సమావేశాలు

టీ మీడియా, జనవరి 7, వనపర్తి బ్యూరో :

లోకసభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు పని చేయాలని కేటిఆర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు కె.సి.అర్ ఫిబ్రవరి నుంచి ప్రజా క్షేత్రములోకి వస్తారని ప్రతి కార్యకర్తను కలుస్తారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో జరిగిన పొరపాట్లు మళ్ళీ జరగకుండా నాయకులు ప్రజలలో వుంటూ కార్యకర్తలను కలుపుకొని అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ రివ్యూ సమావేశాలలో కార్యకర్తల అభిప్రాయాలు స్వీకరించి వాటిని క్రోడీకరించి అధినేత ముందు ఉంచుతామని అన్నారు. కార్యకర్తల అభిప్రాయాలతో ఏకీభవిస్తు ఇప్పటి నుంచే నాయకులు కార్యకర్తలకు అందుబాటులో వుండాలని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేక కాలయాపన చేస్తుండడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు. కె.సి.అర్ ముఖ్యమంత్రిగా లేకపోవడాన్ని ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు అని అన్నారు. ఓటమిని సమీక్షించుకుని గెలుపే లక్ష్యంగా నాయకులు పనిచేయాలని ఆదేశించారు. వరుస సమావేశాలలో పాల్గొంటున్న కో.ఆర్డినేషన్ కమిటీ సభ్యులు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సహకరిస్తున్న రావుల.

ముఖ్యమంత్రిగా తనదైన మార్కు

వన్‌మంత్ పాలన మార్పు తెచ్చిన రేవంత్ రెడ్డి

- ప్రజా భవన్‌గా ప్రగతి భవన్

టీ మీడియా, జనవరి 7,హైదరాబాద్ :

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరి నెల రోజులు అయింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి%శా%నెల రోజులు పూర్తి చేసుకున్నారు. వన్ మంత్ అంటే చాలా తక్కువ టైమ్. అయితే ఈ తక్కువ సమయంలోనే రేవంత్ తనదైన ముద్ర వేశారా? పరిపాలనలో ఆయన తన మార్కు చూపించగలిగారా? ఈ 30 రోజుల్లో ఆయన ఏం చేశారు. ఎలాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు? పరిపాలన అయినా, రాజకీయం అయినా సింగిల్‌గా సాగిపోతున్నారా? అందరితో మింగిల్ అవుతున్నారా? రేవంత్..వన్ మంత్..పాలనా పరంగా ఎలాంటి మార్పులు తెచ్చింది? ఇదే అందరి నోట నానుతున్న ప్రశ్న..!డిసెంబర్ 7%శా%తెలంగాణ ముఖ్యమంత్రిగా ఏనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. జనవరి 7కి.. రేవంత్ వన్ మంత్ పరిపాలన పూర్తి చేసుకున్నారు. అయితే ఈ నెల రోజుల్లో పరిపాలనలో ముఖ్యమంత్రిగా తనదైన ముద్ర వేశారు రేవంత్. అధికారం చేపట్టగానే%శా%.కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీల్లో రెండింటిని 48 గంటల్లో అమలు చేశారు. మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలోని మహిళలందరికీ ఫ్రీ బస్ సౌకర్యం అమలు చేయడంతో మహిళా లోకం మురిసిపోయింది. ఆ తర్వాత ఆరోగ్య శ్రీ పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచారు. ప్రగతి భవన్‌ను ప్రజా భవన్‌గా మార్చి.. ప్రజలు తమ గోడు చెప్పుకునేందుకు ప్రజావాణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఆ తర్వాత పేపర్ లీకులతో వీక్ అయిపోయిన టి ఎస్ పి ఎస్ సి ప్రక్షాళన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు సీఎం రేవంత్. నేనున్నా అంటూ నిరుద్యోగులకు భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. దానికోసం ఢిల్లీకి కూడా వెళ్లి యుపిఎస్ సి చైర్మన్‌తో కూడా భేటీ అయ్యారు. ఇక సీఎం అవగానే ఐఏఎస్, ఐపీఎస్‌ల మార్పులు చేర్పులకు శ్రీకారం చుట్టారు. .డ్రగ్స్ అనే మాట తెలంగాణలో వినపడకూడదంటూ సన్ బర్న్ లాంటి ప్రోగ్రామ్‌లకు అడ్డుకట్ట వేసి తనదైన మార్కు చూపించారు.పరిపాలనలోనే కాకుండా ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాల్లో కూడా తనదైన మార్కుతో రాణిస్తున్నారు రేవంత్. సీఎం అయ్యాక నేనొక్కడినే అన్నట్లు కాకుండా మనమందరం అంటూ ముందుకు సాగుతున్నారు ముఖ్యమంత్రి రేవంత్. హైదరాబాద్‌లో అయినా, ఢిల్లీ పర్యటనలో అయినా తన మంత్రివర్గ సహచరులను కలుపుకుపోతున్నారు. ఇటీవలే ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ఆయన తన మంత్రివర్గ సహచరులతో కలిసి కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. ఇలా టీమ్ వర్క్ అంటూ ముందుకు సాగుతున్నారు. సింగిల్‌గా కాకుండా అందరితో మింగిల్ అవుతున్నారు రేవంత్.ఇక తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెలరోజులు పూర్తయిన సందర్భంగా సీఎం రేవంత్ ట్వీట్ చేశారు. సంకెళ్లను తెంచి, స్వేచ్ఛను పంచి జనం ఆకాంక్షలను నిజం చేస్తూ సాగిన ఈ నెల రోజుల ప్రస్థానం ఎంతో తృప్తినిచ్చిందన్నారు. నెలరోజుల ప్రయాణం కొత్త అనుభూతిని ఇచ్చిందని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పేదలు, మహిళలు, యువత భవిత, రైతుకు భరోసా ఇస్తూ సాగిన నెల రోజుల ప్రయాణం ఉజ్వల భవిత వైపునకు అడుగులు వేస్తోందన్నారు. తెలంగాణ కోసం గట్టి పట్టుదలతో సాగిన ఈ నెల రోజుల పాలన బాధ్యతగా

సాగిందన్నారు. రేవంతన్నగా పిలిచే తనను తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయేలా ఇక ముందు కూడా తన బాధ్యత నిర్వర్తిస్తానన్నారు ఆయనసంకెళ్లను తెంచి, స్వేచ్ఛను పంచి జనం ఆకాంక్షలను నిజం చేస్తూ సాగిన ఈ నెల రోజుల ప్రస్థానం తృప్తినిచ్చింది.సేవకులమే తప్ప పాలకులం కాదన్న మాట నిలబెట్టుకుంటూ%శా% పాలనను ప్రజలకు చేరువ చేస్తూ%శా% అన్నగా నేనున్నానని హామీ ఇస్తూ జరిగిన నెల రోజుల ప్రయాణం కొత్త అనుభూతిని ఇచ్చింది.నెలరోజుల పాలనలో ప్రజలకు మరింత చేరువ అయ్యాం అన్నారు నీటి పారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి. ఇక నెల రోజుల కాంగ్రెస్ పాలన ప్రజారంజకంగా సాగిందన్నారు ఆ పార్టీ సీనియర్ నేత మల్లు రవి. కేవలం నెలరోజుల్లోనే సీఎం రేవంత్‌రెడ్డి తనదైన మార్క్ పాలనతో ప్రజల మనస్సును చూరగొన్నారన్నారు. వన్ మంత్ పాలనలో రేవంత్ తనదైన మార్కుతో ముందుకు సాగిపోతున్నారు. ఇక వంద రోజుల్లోపు ఆరు గ్యారంటీలు అమలు చేసి%శా%లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచే వ్యూహంతో సీఎం రేవంత్ అడుగులు వేస్తున్నారు.

నేడు తెలంగాణ క్యాబినెట్ భేటీ.. కీలక అంశాలపై చర్చ

టీ మీడియా, జనవరి 7,హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నెల రోజులు పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో రేపు తెలంగాణ క్యాబినెట్ భేటీ కానున్నది. ముఖ్యంగా నెల రోజుల కాంగ్రెస్ పరిపాలన, ఆరు గ్యారంటీల అమలుపై ఈ సమావేశంలో చర్చ జరుగనుంది. అదేవిధంగా పలు కీలక అంశాలు కూడా ఈ భేటీలో చర్చకు వచ్చే అవకాశం ఉంది.రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా, మల్లు భట్టివిక్రమార్క ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత తొలి నెల రోజుల పాలన పూర్తయ్యింది. ఈ నెల రోజుల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం.. కేసీఆర్ సర్కారు రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసిందని ఆరోపిస్తున్నది. ఈ ఆరోపణలను బీఆర్ఎస్ తిప్పికొట్టింది. ఆరు గ్యారంటీల అమలు నుంచి తప్పించుకునేందుకే కాంగ్రెస్ ఈ కుటిల ఆరోపణలు చేస్తోందని మండిపడింది.

కేసీఆర్‌ను పరామర్శించిన మాజీ గవర్నర్ నరసింహన్ దంపతులు

టీ మీడియా, జనవరి 7,హైదరాబాద్:

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావును ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ గవర్నర్ నరసింహన్ దంపతులు పరామర్శించారు. ఆదివారం నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి వెళ్లిన నరసింహన్ దంపతులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వాగతం పలికారు. కేసీఆర్‌ను పరామర్శించిన అనంతరం నరసింహన్ దంపతులు కాసేపు ఆయన కుటుంబసభ్యులతో ముచ్చటించారు.కాగా, కేసీఆర్ గత నెలలో బాత్రూమ్‌లో జారిపడటంతో తుంటి ఎముక విరిగింది. దాంతో యశోద ఆస్పత్రి వైద్యులు ఆయనకు సర్జరీ చేసి నాలుగు వారాల విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అప్పటి నుంచి ఆయన నందినగర్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో పలువురు ప్రముఖులు ఆయనను పరామర్శించేందుకు వస్తున్నారు. గురువారం ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి కూడా కేసీఆర్‌ను పరామర్శించి వెళ్లారు.

తెలంగాణపై ప్రేమ ఉన్న పార్టీలు సోనియాపై పోటీ చేయోద్దు

- బిజెపి, బీఆర్ఎస్ కుమ్మక్కవ్వడం వల్లే కాలేశ్వరంపై చర్యలు లేవు
- ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

టీ మీడియా, జనవరి 7,వైరా(ఖమ్మం) :

తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ గారిని మన రాష్ట్రం నుంచి పార్లమెంటు స్థానానికి పోటీ చేయాలని కోరినాము.సోనియా గాంధీ పోటీ చేసే



పార్లమెంటు స్థానం నుంచి తెలంగాణపై నిజమైన ప్రేమ ఉన్న ఏ పార్టీలు పోటీ చేయోద్దు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణాన్ని ఈ విధంగా తీర్చుకోవాలని" డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారిగా స్వగ్రామమైన వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామానికి ఆదివారం భట్టి విక్రమార్క దంపతులు వచ్చారు. వారి వ్యవసాయ క్షేత్రం వద్ద ఉన్న బట్టి విక్రమార్క తల్లిదండ్రులైన అఖిలాండ దాసు, మాణిక్యమ్మల ఘాట్ వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులు అర్పించారు. దీనికి ముందు గ్రామంలో ఉన్న శ్రీ రామలింగేశ్వర ఆలయంలో భట్టి దంపతులు శివుడికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం విస్తరణ కోసం దేవాదాయ ధర్మా దాయశాఖ అధికారులతో కలిసి డిప్యూటీ సీఎం చర్చించారు. గుడి బయట కళ్యాణమండపం డార్మెంటరీ స్నానాల

మిగతా 3లో

ఆదిపత్య పోరులో ఆడపులి మృతి

- అభయారణ్యంలో తొలి ఘటన

టీ మీడియా, జనవరి 7,కాగజ్‌నగర్:

మహారాష్ట్ర సరిహద్దు నుండి వలస వస్తున్న పులులు కాగజ్ నగర్ కారిడార్ లో ఆదిపత్యం కోసం అన్పంత పని చేశాయి. కొత్త పులి రాకను ఒప్పుకోని బెబ్బులి తమ సామ్రాజ్యాన్ని కాపాడుకునేందుకు ఆదిపత్య పోరు సలిపి తమ జాతి వర్గాన్నే అంతం చేసింది. ఈ ఘటన కొమురంభీం జిల్లా కాగజ్ నగర్ అటవి ప్రాంతంలో కలకలం రేపింది. పులుల సంఖ్య పెరిగితే ఆదిపత్య పోరు తప్పదన్న హెచ్చరికలను నిజం చేస్తూ సరిహద్దు మహారాష్ట్ర తరహా ఘటన కాగజ్‌నగర్ కారిడార్ లో చోటు చేసుకోడం ఇదే తొలిసారి టెరిటోరియల్ ఫైట్ లో పులి మృతి చెందడం అటు అటవిశాఖను సైతం కలవరానికి గురి చేసింది. చనిపోయిన పులిని ఆడపులిగా గుర్తించిన అటవిశాఖ అదికారులు.. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని ఫోస్ట్ మార్టంకు తరలించారు. మూడు రోజుల క్రితం ఈ ఘటన చోటు చేసుకుందని.. అడ మగ పులుల మధ్య సాగిన భీకర దాడిలో.. రెండేళ్ల ఆడపులి మృతి చెందినట్లు కొమురంభీం జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ టిబ్రెవాల్ తెలిపారు.ప్రాంతాల మీద ఆధిపత్యం కోసం మనుషులే కాదు, కృరీరమృగాలు కూడా కొట్టుకుంటాయనే ఘటన మరోసారి రుజువైంది. ఆ దాడిలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరు సలుపుతాయని తేలింది. కాగజ్ నగర్ అభయారణ్యాల్లో పులుల మధ్య ఆధిపత్య కోసం తొలిసారి జరిగిన పోరులో ఓ ఆడపులి హతమైంది.మహారాష్ట్ర చంద్రపూర్ జిల్లా మాలిని అటవి ప్రాంతం సమీపంలోని గోంది %--% కొమురంభీం జిల్లా కాగజ్ నగర్ దరిగాం అటవి ప్రాంతం మధ్య కొమురంభీం ప్రాజెక్ట్ కాలువ సమీపంలో రెండు పులుల ఎదురెదురుగా తారస పడ్డాయి. దాహం తీర్చుకునేందుకు అటు వైపుగా వచ్చిన పులులు ఒకదానితో ఒకటి తలపడగా.. ఈ దాడి లో తీవ్రగాయాల పాలైన రెండేళ్ల ఆడపులి మృతి చెందినట్టుగా సమాచారం. మృతి చెందిన పులికి తల, మెడ ప్రాంతంలో తీవ్రగాయాలున్నాయని.. శనివారం ఓ పశువుల కాపరి ఆ ప్రాంతానికి వెళ్లగా పులి మృతిచెంది ఉన్నట్లు గుర్తించాడని%శా% ఈ సమాచారం అటవీ అధికారులకు అందించడం కాగజ్ నగర్ డివిజన్ అధికారి వేణుబాబు, కాగజ్ నగర్ రేంజ్ పారెస్ట్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని పులి మృతి చెందినట్టుగా గుర్తించారని.. పశువైద్యాధికారులు విజయ్, శ్రీకాంత్ కలిసి ఘటనా స్థలాన్ని సందర్శించిన డీఎఫ్వో నీరజ్ కుమార్ టిబ్రివాల్ తెలిపారు. పశువైద్యాధికారులు పంచనామా చేసి రెండు పులుల పరస్పర దాడిలోనే గాయాలతో ఆడ పులి మృతి చెందినట్లు నిర్ధారించారని తెలిపారు కొమురంభీం జిల్లా డీఎఫ్వో. ఈ ఘర్షణ మూడు రోజు క్రితం జరిగిందని తెలిపారు. కొమురంభీం జిల్లా కాగజ్ నగర్ అడవుల్లో తొలి టెరిటోరియల్ టైగర్ డెత్ గా గుర్తించామని తెలిపారు.

మే నెలాఖరు కల్లా సీతారామ కాలువల పనులు పూర్తి చేయాలి

- సత్తుపల్లి, పాలేరు టన్నెల్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలి
- ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి తుమ్మల

టీ మీడియా, జనవరి 7,హైదరాబాద్ :

ఈ ఏడాది మే నెలాఖరు కల్లా సీతారామ కాలువల పనులు అన్నీ పూర్తి చేయాలని వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు నీటి పారుదల శాఖ అధికారులకు ఆదేశించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులపై సమీక్షసందర్భంగా సీతారామ పనుల పురోగతి, చేపట్టాల్సిన కార్యాచరణపై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మంత్రి తుమ్మల పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సాగు నీరందించే ఉద్దేశంతో చేపట్టిన సీతారామ ప్రాజెక్టుపై సుదీర్ఘంగా సమీక్షించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరారావు గారు మాట్లాడుతూ..పెండింగ్ లో ఉన్న సీతారామ ప్రాజెక్టు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి తుమ్మల అధికారులకు ఆదేశాలుజారీ చేశారు. అనుకున్న స్థాయిలో పనుల్లో వేగం పెంచితే ఈ ఏడాదిలోనే వైరా ప్రాజెక్టు, లంకా సాగర్, ఎన్నెస్పీ ఆయకట్టులోని సుమారు లక్షా 60 వేల ఎకరాలకు సాగు నీరు అందించే విధంగా పనులు పూర్తి చేయాలి. ఇప్పటికే ప్రాజెక్టుకు సుమారు రూ.7500 కోట్లు ఖర్చు చేశారని అన్నారు. సీతారామ ప్రాజెక్టు కు సంబంధించి మూడు పంప్ హౌజ్ లు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు. ఏన్కూరు వద్ద లింకు కెనాల్ పనులకు టెండర్లు పూర్తి చేసి పనులు మొదలుపెట్టి వేగంగా పూర్తి చేయాలని సూచించారు. సుమారు రూ.70 కోట్లతో ఈ పనులుపూర్తి చేస్తే వచ్చే సీజన్ లోనే వైరా ప్రాజెక్టు, లంకసాగర్, బేతుపల్లి పరిధిలో ఆయకట్టుకు నీరందించే అవకాశం ఉందన్నారు. ఇటీవల గండుగులపల్లిలో జరిగిన సమావేశంలో సమీక్షించిన అంశాలను ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి మంత్రి తుమ్మల తీసుకెళ్లగా..సంబంధిత పనులను దశల వారీగా ప్రాధాన్యతను బట్టి పూర్తిచేసి మే నెలాఖరు కల్లా పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ అధికారులను ఆదేశించారు. యాతాలకుంట భూసేకరణ పూర్తయితే సత్తుపల్లి టన్నెల్ ద్వారా లంకసాగర్,

బేతుపల్లి కెనాల్ కు ఈ సీజన్ లోనే సాగునీరు అందించే అవకాశం ఉందని తుమ్మల తెలిపారు. సీతారామ కాలువల పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మే నెలాఖరు కల్లా అన్ని ప్రాంతాల్లో కాలువల నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించారు.ఏన్కూరు వద్ద కాలువ పనులు పూర్తి చేస్తే..అక్కడి నుంచి వైరా ప్రాజెక్టుకు లింకు కెనాల్ కలిపే పనులు చేపట్టవచ్చని ..ఈ పనులకు సంబంధించి వెంటనే టెండర్లు ఆహ్వానించాలని నీటి పారుదల శాఖ అధికారులకు మంత్రి తుమ్మల సూచించారు. ఈ పనులు పూర్తయితే..సీతారామ ద్వారా నీరు ఎన్నెస్పీ ఆయకట్టుకు నీరు అందించేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. లింకు కెనాల్ పనులు పూర్తి చేస్తే..వైరా జర్వాయర్ తోపాటు లంకాసాగర్ కు నీరు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. సత్తుపల్లి ట్రంకు కెనాల్ కు సంబంధిచి భూ సేకరణకు చెల్లించాల్సిన రూ.12కోట్లు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూసేకరణ నిధులు చెల్లించి వెంటనే పనులు చేపడితే యాతాలకుంట ట్రంకు పనులు పూర్తి చేయవచ్చని సూచించారు. అదేవిధంగా పాలేరు టన్నెల్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాలేరు టన్నెల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ కు సైతం నీరు అందించే అవకాశం ఉంటుందని అధికారులకు సూచించారు. పై పనులన్నీ పూర్తి చేస్తే వైరా రిజర్వాయర్ కింద లక్షా 60 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించవచ్చని మంత్రి తుమ్మల అభిప్రాయపడ్డారు. ఈ సమీక్ష సమావేశంలో రెవెన్యూశాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

కొత్త విధుల్లో బౌన్సర్లు.. అసలు కారణం ఇదే..

- స్థానికులకు బెదిరించేందుకు రంగంలోకి

టీ మీడియా, జనవరి 7, పెదకాకాని :

సినీ పరిశ్రమలో, రాజకీయ రంగంలో ఉన్న ప్రముఖులు బౌన్సర్లను పెట్టుకోవడం సాధారణంగా జరుగుతుంది. అదే విధంగా షాపుల ప్రారంభోత్సవాలు, ఏదైనా ఈవెంట్స్ జరుగుతున్న సమయంలోనూ ఈ మధ్య కాలంలో బౌన్సర్లు కనిపిస్తున్నారు. దేహదారుఢ్యంతో బలంగా ఉన్న వ్యక్తులు అభిమానులు వీఐపిలపై పడకుండా జాగ్రత్తగా కాపాలాకాస్తుంటారు. అయితే ఆయుధాలు ధరించడం కాని లా అండ్ ఆర్డర్?ని చేతిలోకి తీసుకోవడంగాని బౌన్సర్లు చేయరు. అయితే గుంటూరు జిల్లాలో జరిగిన ఘటన చుట్టూనే ఇప్పుడు ఆసక్తికర చర్చ జరుగుతోంది. బౌన్సర్లు కొత్త విధుల్లో చేరారంటూ ఆ కాలనీ వాసులు చెప్పుకుంటున్నారు. అసలేం జరిగిందంటే.గుంటూరు జిల్లా పెదకాకాని మండలం నంబూరులో స్థానిక నేత సిసి రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాడు. వక్ఫ్ బోర్డు డైరెక్టర్ సయ్యద్ సుభానీ తన ఇళ్లు వీధిలో సిసి రోడ్డు వేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టాడు. అయితే కొంతమంది స్థానికులు సిసి రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకున్నారు. వీధిలో చాలా చోట్ల రోడ్డు ఆక్రమణలకు గురైందని ముందుగా ఆక్రమణలు తొలగించిన తర్వాతే రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. అయితే అప్పటికే మెటీరియల్ అంతా సమకూర్చుకున్న సయ్యద్ సుభానీ రోడ్డు వేయాల్సిందే అంటూ పట్టుబట్టాడు. నిర్మాణ పనులు మొదలు పెట్టడంతో చేసేదేమీ లేక స్థానికులు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో సయ్యద్ సుభానీ ఆందోళన చేస్తున్న వారిని అక్కడ నుండి పంపించి రోడ్డు వేసేందుకు బౌన్సర్లను పలిపించాడు. ఐదుగురు బౌన్సర్లు వచ్చి రోడ్డుపై బైఠాయించిన వారిని అక్కడ నుండి పంపించే ప్రయత్నం చేశారు. అయితే స్థానికులు గట్టిగా బౌన్సర్లను ప్రతిఘటించారు. దీంతో ఈ విషయం పోలీసుల వరకూ వెళ్లింది. రంగంలోకి దిగిన పోలీసులు ఇరు వర్గాలకు సర్ది చెప్పి అక్కడ నుండి పంపించేశారు. అయితే బాధ్యతా యుతమైన పదవిలో ఉన్న వ్యక్తి స్థానికులకు బెదిరించేందుకు బౌన్సర్లను రంగంలోకి దించాడన్న సమాచారం గ్రామంలో చర్చనీయాంశమైంది. అసలు బౌన్సర్లు ఇటువంటి పనులకు ఉపయోగించవచ్చా అంటూ స్థానికులు పోలీసులకు ప్రశ్నించారు. బౌన్సర్లను దించి హడావుడి చేయడంపై స్థానికులు సయ్యద్ సుభానీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఎటువంటి ఫిర్యాదు రాకపోవడంతో పోలీసులు కేసు నమోదు చేయలేదు.

ప్రభుత్వ స్థలాలు భద్రతకు పటిష్ట చర్యలు

- కలక్టర్ విపి గౌతమ్

టీ మీడియా, జనవరి 7,ఖమ్మం:

ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు జారీచేసిన జీవో నెం. 59 క్రింద నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి నిర్మాణాలు లేకున్నా దరఖాస్తు చేసి అక్రమంగా క్రమబద్ధీకరణ కోసం ప్రయత్నం చేసిన స్థలాలు గుర్తించి రక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్ పరిధిలో ఖానాపురం సర్వే నెం. 272 లో 300 గజాల ప్లాట్, ఖానాపురం డొంకలో 200 గజాల రెండు ప్లాట్లు, 150 గజాల ఒక ప్లాట్, వెలుగుమట్ల సర్వే నెం. 412లో 300 గజాల ప్లాట్ స్థలాలలో ఎలాంటి నిర్మాణాలు లేకున్నా పలువురు జీవో 59 క్రింద దరఖాస్తు చేశారన్నారు. అలాంటి దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందన్నారు. సుమారు రూ. 4.35 కోట్ల విలువైన పై స్థలాలను రెవెన్యూ, మునిసిపల్ అధికారులు స్వాధీనం చేసుకుని ఫెన్సింగ్ ఏర్పాటు చేశారన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో ఆక్రమణలు జరగకుండా సిసి కెమెరా లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, మునిసిపల్ సిబ్బంది నిఘా పెట్టి, ఎలాంటి ఆక్రమణలు జరగకుండా, నిర్మాణాలు చేపట్టకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

- పాల్గొని బహుమతులు అందజేసిన పెద్దపెల్లి ఎమ్మెల్యే

టీ మీడియా, జనవరి 7, పెద్దపల్లి :

పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెద్దపల్లి జిల్లా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమం లో పాల్గొని గెలుపొందిన జట్లకు, మొదటి బహుమతి గోదావరిఖని మరియు ద్వితీయ బహుమతి పెద్దపల్లి జట్లకి బహుమతులు అందజేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామరావు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్లకు 14 మండలాల నుంచి జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీలో గోదావరిఖని జట్టు ప్రథమ స్థానం పెద్దపల్లి జట్టు ద్వితీయ స్థానం సాధించగా పలువురు క్రీడాకారులు తమ ప్రతిభతో మెడల్స్ సాధించుకున్నారు. స్వర్ణకార సంఘం అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు రంగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీ రామోజు రాజు, కేంద్ర సెన్సార్ బోర్డ్ సభ్యులు శ్రీ రంగు భాస్కర చారి, తాసిల్దార్ కత్రోజు రమేష్, స్వర్ణకార సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బసవపాత్రుని వెంకట నరసయ్య, రాష్ట్ర నాయకులు రామ్ నరసయ్య, కట్టరాజనం రంగు శ్రీనివాస్, కందుకూరి ప్రకాష్ రావు పెద్దన్న, గడ్డం వెంకటేశ్వర్లు, దేవరకొండ వెంకటేశ్వర్లు, దేవరకొండ రాజు, పెద్దపల్లి గోదావరిఖని బులియన్ అధ్యక్షులు కట్ట సదానందం, గుగ్గిల రవీంద్ర చారి, పెద్దపల్లి పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు విజయగిరి శ్రీనివాస్ తో పాటు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాని సందర్శించిన

- కాంటెస్టెడ్ ఎమ్మెల్యే దయానంద్

టీ మీడియా, జనవరి 7, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణ స్థానిక సాంఘిక వసతి గృహాని సందర్శ%శీ%చిన కాంటెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే దయానంద్ సందర్శించారు. వసతి గృహంలో విద్యార్థులతో వారి విద్య మౌలిక వసతులు గూర్చి చరవాణి ద్వారా డబ్ల్యూహెచ్ఓ అధికారిని శివశంకర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలని తెలిపారు. నూతన ప్రభుత్వంలో విద్య కు ఉన్నత ప్రాధాన్యత ఇవ్వాలి. విద్యార్థుల సమస్య లపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాము. వసతి గృహాలపై పర్యవేక్షణ ఉంచాలి. విద్య తో పాటు క్రీడలు,సామాజిక బాధ్యత వంటి అంశాలపై నేటి తరం విద్యార్థులకు తెలియజే యాల్సిన అవసరం ఉంది. భావి భారత పౌరులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం భవిష్యత్ ప్రణాళిక రూపొందించాలి దానికి ప్రతి ఒక్కరు సహకరించగలరని తెలిపారు.

బిపిఎల్ స్కీముకు వర్తించని జర్నలిస్టుల ఇంటి స్థలాల

- పట్టాలను రద్దు చేయాలి

టీ మీడియా, జనవరి 7, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 55 శ్రీనివాసపురం శివారులో జర్నలిస్టులకు బిపిఎల్ స్కీం కింద ఇండ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. అందులో బిపిఎల్ స్కీముకు వర్తించని జర్నలిస్టులకు ప్రజా ప్రతినిధులకు వనపర్తి పరిధిలో పనిచేయని జర్నలిస్టులకు ఇంటి స్థలాల్లో కేటాయించడంపై ఎస్.నవీన్ కుమార్ గౌడ్ కలెక్టర్కు, ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే స్పందిస్తూ పై విషయంపై ఎంక్వైరీ చేయించి అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాల పట్టాలు అందే విధంగా కృషి చేస్తామన్నారు.

ఎస్సై పై సస్పెన్షన్ వేటు వేసిన ఎస్పి

- వైభవ్ గైక్వాడ్

టీ మీడియా, జనవరి 7, వనపర్తి బ్యూరో :

శాంతి భద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు, ఆస్తులకూ రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలూ జరక్కుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థ పోలీసు వ్యవస్థ. శాంతి భద్రతలను కాపాడటం, పౌరులను, వారి ఆస్తులను రక్షించడం, నేరాలను నిరోధించడం, దర్యాప్తు చేయడం, వారి అధికార పరిధిలో చట్టాలు, నిబంధనలను అమలు చేయడం వంటివి పోలీసుల బాధ్యత. కానీ కొందరు పోలీసులు అవినీతికి పాల్పడుతూ అడ్డదారులు తొక్కుతున్నారు. తాజాగా నాగర్ కర్నూల్ జిల్లా తెల్కపల్లి మండల ఎస్సై వస్రాం నాయక్ , కానిస్టేబుల్ అంజనేయులు పై సస్పెన్షన్ వేటు వేసిన జిల్లా ఎస్పి పేకాట రాయుళ్ళ కేసు విషయంలో లంచం తీసుకున్న విషయంపై విచారణ చేపట్టిన ఉన్నతాధికారులు ఎస్పి వైభవ్ గైక్వాడ్ వారిని సస్పెండ్ చేశారు.

కృష్ణదేవరావుని మర్యాద పూర్వకంగా కలిసిన ఏఐపిసి స్టేట్ కో ఆర్డినేటర్

- డాక్టర్ జి ఆదిత్య రెడ్డి

టీ మీడియా, జనవరి 7, వనపర్తి బ్యూరో :

వనపర్తి సమస్థానాదిశులు రాజా జయ కృష్ణదేవరావు ని ఆదివారం మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి టీపీసీసీ డిసిప్లనరీ కమిటీ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి కుమారుడు వనపర్తి యువ నాయకులు , ఏఐపిసి స్టేట్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి ఆదిత్య రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.

సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలి

- వృద్ధులకు దుప్పట్లు కండువాలు పంపిణీ
- అంగన్వాడీ కార్యకర్త జ్యోతి ఉషారాణి

టీ మీడియా, జనవరి 7, మహానంది:

సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలని అంగన్వాడీ కార్యకర్త జ్యోతి ఉషారాణి అన్నారు. ఆదివారం మహానంది మండలం బోయలకుంట్ల మహానంది వెళ్లే రహదారి సమీపంలోని కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో ఆర్ఎస్ గాజులపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడీ కార్యకర్త జ్యోతి ఉషారాణి ఆశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లు కండవాలు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

నవగ్రహాల ప్రతిష్టాపనకు దేవాలయనికి విరాళం

టీ మీడియా, జనవరి 7, గోదావరిఖని :

రామగుండం కార్పొరేషన్ మల్కాపూర్ ఐదవ డివిజన్ లో అభయ ఆంజనేయ దేవస్థానంలో సోమవారం నవగ్రహాల ప్రాణ ప్రతిష్టాపన శుభ సందర్భంగా విరాళంగా 10116 రూపాయలు మల్కాపూర్ దేవస్థానం వామన్ పంతులు కు పొన్నం విజయ్ గౌడ్ సుమలత చేతుల మీదుగా ఆదివారం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు అబ్దుల్లా, ఈదునూరి రవి,రహీం భాయ్, బొద్దున శీను, మామిడాల శంకర్, సుధాకర్ రెడ్డి, జనగామ శంకర్, లక్ష్మణ్, తదితరులు,పాల్గొన్నారు.

దోమకొండ సంస్థానంలో బైరోజు సోదరులకు ఘన సన్మానం

టీ మీడియా, జనవరి 7, వనపర్తి బ్యూరో :



దోమకొండ సంస్థానంలో నిర్వహించిన" తెలుగు సాహితీ అభ్యున్నతికి తెలంగాణ సంస్థానాల వారి సేవ సదస్సు"కార్యక్రమంలో వక్తలుగా పాల్గొన్న బైరోజు చంద్ర శేఖర్, డా.బైరోజు శ్యాం సుందర్ లను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. శనివారం కామారెడ్డి జిల్లా దోమకొండలో జరిగిన సంస్థానాల సాహిత్య, సామాజిక సేవ కార్యక్రమంలో బైరోజు చంద్ర శేఖర్ "వనపర్తి సంస్థానం సాహిత్య, సామాజిక సేవ"అనే అంశంపై, డా. బైరోజు శ్యాం సుందర్ "గోపాలపేట సంస్థానం సాహిత్య సామాజిక సేవ" అనే అంశాలపై ఉపన్యసించినందుకు గాను ఆ సంస్థాన వారసుడు అనిల్ కామినేని ఘనంగా సత్కరించారు. దాదాపు నలభై మంది కవి పండితులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి తెలుగు విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య తంగడ కిషన్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అతిథులుగా అడిషనల్ కలెక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి,కవులు వైద్యం వేంకటేశ్వరాచార్యులు, అయాచితం నటేశ్వర శర్మ, వనపర్తి, కొల్లాపూర్, ఆత్మకూర్, సీరణంపల్లి ప్రాగటూర్, మునగాల మున్నగు సంస్థానాల వారసులు హాజరయ్యారు. దోమకొండ సంస్థానంలో బైరోజు సోదరులు సన్మానం అందుకోవడం పట్ల సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్,ప్రతినిధులు కందూరు నారాయణ రెడ్డి, యస్.చంద్రశేఖర్, గణేష్ కుమార్,మద్దిలేటి,రాములు యాదవ్, బండారు శ్రీనివాస్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రగతి శీల యువజన సంఘం పట్టణ కమిటీ ఎన్నిక

టీ మీడియా, జనవరి 7, పెద్దపల్లి :

ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ పెద్దపల్లి పట్టణ కమిటీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పివైఎల్ రాష్ట్ర నాయకులు ఆరుముల్లా తిరుపతి విచ్చేసి గత రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన తప్పులను యువతకు జరిగిన అన్యాయాలపై ప్రశ్నించి మాట్లాడారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆరు గ్యారంటీల అమలు చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేయాలని యువతకు ప్రజలకు ముఖ్యంగా వైద్య సదుపాయాల్ని ఉచితంగా అందించాలని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలని ప్రజల వెన్ను విరిచే ఆర్థిక భారాలను నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కాసిపేట ధర్మేందర్ పి వై ఎల్ జిల్లా నాయకులు బాలకృష్ణ తిరుపతి అరుణోదయ రాజన్న, తదితరులు నాయకులు పాల్గొని కొత్త కొత్త కమిటీ నిర్వహించారు. ఈ కమిటీలో అధ్యక్షులుగా కామ్రేడ్ సతీష్, ఉపాధ్యక్షులుగా వెంకటేష్, కార్యదర్శిగా టి బాలకృష్ణ, సహాయ కార్యదర్శిగా రవి, కోశాధికారిగా బి.నవీన్. మరొక నలుగురిని కమిటీలకు తీసుకోవడం జరిగింది అన్నారు.

స్వదేశీ పందెం...విదేశీ పుంజులు

- బరుల్లోకి పెరు జాతి పుంజులు

టీ మీడియా, జనవరి 7,అమరావతి :

దేశవాళీ కోడిపుంజులకు ధీటుగా ఈసారి కోడిపందాల బరిలో విదేశీ జాతులైన పెరు కోడిపుంజులను దింపుతున్నారు పందెం రాయుళ్లు. దేశవాళీ కోడిపుంజుతో పోలిస్తే విదేశీ జాతికి చెందిన పుంజులు అధిక పోరాట పటిమ కలిగి ఉంటాయని పందెం రాయుళ్లు చెబుతున్నారు. పెరు జాతులను ప్రత్యేకంగా ఎలా పెంచుతారు%శా%వాటి పెంపకానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి.. దేశవాళీ కోడిపుంజుల పెంపకం మాదిరిగానే పెరు కోడిపుంజుల పెంపకం ఉంటుందా ?%శా% మన వాతావరణ పరిస్థితుల్లో అవి ఎంతవరకు జీవించగలవు.. అనే విషయాలపై పందెం రాయుడు ఇప్పటికే సమగ్రంగా తెలుసుకున్నారు. దేశవాళీ కోడి పుంజులు 22 అంగుళాల ఎత్తు నుంచి 26 అంగుళాల ఎత్తు వరకు ఉండి నిటారైన ఆయన తోకతో పోడవాటి కాళ్లను కలిగి ఉంటాయి. కానీ పెరు జాతి కోడిపుంజు 16 నుంచి 20 అంగుళాల ఎత్తు మాత్రమే ఉండి తోక భూమికి వంగి ఉండటంతో పాటు ఆకారంలో పోలిస్తే దేశవాళీ కోడిపుంజు కన్నా పెరు జాతి కోడిపుంజు చిన్నదిగా ఉంటుంది. అయితే బలాల విషయానికొస్తే పెరు కోడిపుంజు కన్నా దేశవాళీ కోడిపుంజే బలిష్టంగా ఉంటుందని పందెం రాయుళ్లు చెబుతున్నారు. కానీ పోరాట పటిమ విషయానికి వస్తే పెరు జాతి కోడిపుంజు స్పీడుగా పోటీలో దింపిన వెంటనే ప్రత్యర్థి కోడి పుంజుపై వేగంగా వెళ్లి తన పోరాట పటిమను కనబరుస్తుంది. అంతేకాక ఆకారంలో చిన్నగా ఉండటం, బరువు తేలికగా ఉండటంతో పందెంబరిలో ప్రత్యర్థి కోడిపుంజుకు చిక్కకుండా పోరాడి విజయాన్ని సాధిస్తుంది. దాంతో ఇటీవల ఎక్కువగా పందెం రాయుళ్లు సంక్రాంతి కోడి పందాల కోసం పెరు కోడి పుంజులనే ఇష్టంగా పెంచుతున్నారు. ఇక ప్రత్యేకంగా సిద్ధం చేసిన పందెం పుంజులతో పందెం రాయుళ్లు ఇప్పటికే పందాల కోసం సిద్ధమయ్యారు. అయితే ఈసారి పందెం పుంజుల ధరలు కూడా ఆకాశాన్ని అంటాయి. ప్రత్యేకంగా తయారుచేసిన పందెం పుంజు ధర ప్రస్తుతం సుమారు ఒక లక్ష రూపాయల నుంచి ఐదు లక్షల వరకు పలుకుతుంది. అయితే పందాలు కూడా అంతే స్థాయిలో జరుగుతుతాయి. ఒక్కొక్క కోడి పందాన్ని తలపడే కోడిపుంజులను బట్టి లక్ష రూపాయలు నుంచి 50 లక్షల వరకు పందేలు కడతారు. పందాలలో తలపడే పందెం కోళ్లు ప్రత్యేక తయారీకి ఒక్కొక్క కోడికి సుమారు 25 వేల నుంచి 50 వేల వరకు ఖర్చవుతుంది. ఇక విదేశీ కోళ్లకైతే ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయడంతో మరింత ఖర్చు ఎక్కువవుతుంది. ఎందుకంటే వాటి పెంపకానికి తగిన వాతావరణ పరిస్థితులు కల్పించడానికి మరింత అదనంగా ఖర్చవుతుంది. ఈ పందాలు ఒక్క గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారే కాకుండా పట్టణంలో నివసించేవారు, సినీ రాజకీయ ప్రముఖులు సైతం ఎక్కువగా పాల్గొనడంతో కోడిపందాలపై ఎంతో క్రేజ్ పెరిగిపోయింది. పందెం రాయుళ్లు పుంజులను బట్టి, జాతిని బట్టి, రంగును బట్టి, కొందరైతే నక్షత్రాలను బట్టి సైతం పెద్ద ఎత్తున పందేలు కాస్తుంటారు. పండగ మూడు రోజులు ఒక ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని మారు 250 నుంచి 300 కోట్ల రూపాయలు చేతులు మారుతాయి అని అంచనా వేస్తున్నారు. ఓ పక్క పందాల బరిలో కోడిపందాలతో పాటు గుండాట, పేకాట జోరుగా సాగుతాయి. అంతేకాకుండా కోడిపందాల వీక్షణ కోసం వచ్చే పందెం రాయుళ్ల కోసం బరుల వద్ద ప్రత్యేకమైన వంటకాలు, రకరకాల ఆహార పదార్థాలు అందుబాటులో ఉంటాయి. ముఖ్యంగా పందెంబరుల వద్ద కోజా మాంసాన్ని ఎక్కువగా తింటారు. పందెంలో ఓడిపోయిన పుంజుని కోజా అంటారు. అలాంటి కోజా పుంజులతో ప్రత్యేక వంటకాలు చేస్తారు.

దొంగలు బాబోయ్... దొంగలు...

- తరలిపోతున్న అటవీ సంపద
- ఉచ్చులకు బలవుతున్న వన్యప్రాణులు
- వేటగాళ్ల పై చర్యలేవి.?

టీ మీడియా, జనవరి 7, మహానంది:

ఆదాయమే లక్షంగా కొందరు అటవీ శాఖ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. నిత్యం అడవిలో వన్యప్రాణుల ను వేటాడి సొమ్ముచేసుకుంటున్న అడవిశాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో విపలమవుతున్నారని తెలుస్తుంది. ఎంతో దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల తో పాటు అరుదైన జీవరాసులు ఉన్నాయి. కనుమరుగైపోయాయి అనుకున్న జీవరాసులలో కొన్నిటిని ఇటీవలే కొన్నినెలల క్రితం గుర్తించిన విషయం తెలిసిందే. చిరుతలు, పెద్ద పులులు భారీగా పెరిగిన సంగతి తెలిసిందే. వీటిని, అడవి సంపదను రక్షించేందుకు ఏర్పాటు చేసిన ఉద్యోగులు విధులకు స్వస్తి పలికి సొంతనిధులకు అలవాటు పడినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చలమ రేయింజ్ పరిధిలోని గాజులపల్లె, పచ్చర్ల, బసవాపురం, ప్రాంతాలనుండి నిత్యం అడవి సంపదను బొలెరో వాహనాలలో తరలిస్తున్న అడ్డుకునే నాధుడే లేడని స్థానికులు చర్చించు కుంటున్నారు.

వేటగాళ్లకు బలవుతున్న వన్యప్రాణులు...

దట్టమైన అడవి నల్లమల. ఇక్కడ పెద్ద పులులు, చిరుతలు, పొడదుప్పి, అడవి పందులు, నెమళ్లు, కుందేళ్లు, కొండకోళు ్ల అధికంగా ఉన్నాయి. వీటిని రక్షించేందుకు అటవీశాఖ అధికారులు, సిబ్బంది వున్నారు. అటవిశాఖలో కొందరు సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చేయడం వల్ల అటవీ జంతువులు వేట గాళ్ల ఉచ్చులకు బలవుతున్నాయి. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో అటవి జంతువులు వేటగాళ్లు చేతిలో ప్రాణాలు కోల్పోతున్నాయి. నాటు తుపాకులతో పాటు, ఉచ్చులను ఉపయోగించి జంతువులను వేటాడుతున్నట్లు తెలుస్తుంది. బసవాపురం నుండి ఎంతో విలువైన అటవీ సంపదను ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ముచేసుకుంటున్నా పట్టించుకునే వారే లేరని స్థానికులు చర్చించుకుంటున్నారు.

పాత పెన్షన్ పునరుద్ధరణకు కట్టుబడి ఉన్నాం

- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

టీ మీడియా, జనవరి 7, గోదావరిఖని :

టిస్సిపిఎస్ ఈయు ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యేగా మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గెలిచిన సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం సిపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని కోరగా ఖచ్చితంగా ఆర్థిక మంత్రి మల్లు బట్టి విక్రమార్కతో, సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి పునరుద్ధరణకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. 2004 సెప్టెంబర్ 1 నుండి తెలంగాణ రాష్ట్రంలో పాత పెన్షన్ విధానాన్ని రద్దుచేసి నూతన పెన్షన్ విధానాన్ని అమలు చేశారు. ఈ విధానం ద్వారా ఆనాటి నుండి నేటి వరకు దాదాపు మూడు దశబ్దాల కాలంగా రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆర్థిక భద్రతను కోల్పోయారు. ఉద్యోగి పదవీ విరమణ తర్వాత పెన్షన్ పొందలేని పరిస్థితులలో ఆర్థికంగా, సామాజికంగా భద్రత కరువై చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో టీఎస్ సీపిఎస్ఈయు ఆధ్వర్యంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు కోరుతూ ఇప్పటివరకు అనేకమైనటువంటి ఉద్యమాలు నిర్వహించడం జరిగింది. ఉద్యమాల ఫలితంగా ఉద్యోగ, ఉపాధ్యాయుల యొక్క హక్కులను, సామాజిక భద్రతని పునరుద్ధరిస్తామని చెప్పి హామీ ఇచ్చిన మేరకు తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే సిపిఎస్ విధానాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేస్తుందని ఆశిస్తున్నాం. తెలంగాణ రాష్ట్రం ఆరవ రాష్ట్రంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ అమలు చేసే విధంగా చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఎస్ యూనియన్ బాధ్యులు రాష్ట్ర బాధ్యులు, జిల్లా బాధ్యులు రమీజ్ అహమ్మద్,మారం లింగారెడ్డి,ఒల్లే శ్రీనివాస్, అనుముల పోచయ్య, ఆకుల రమేష్,దండిగల చంద్రశేఖర్, మారెపల్లి నాగరాజు,ఆనంద రావు, ఓదెలు, ప్రశాంత్, సురేష్, రమేష్,శివకృష్ణ, రామకృష్ణ, రాజమౌళి, ముదుసు లక్ష్మణ్,పరమేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మహానందిలో అభివృద్ధిలో భాగంగానే పలు కార్యక్రమాలు

- పాలకమండలి చైర్మన్ కొమ్మమహేశ్వర్ రెడ్డి

టీ మీడియా, జనవరి 7, మహానంది :

మహానంది పుణ్యక్షేత్రంలో శనివారం టిడిపి మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చేసిన పలు వ్యాఖ్యలకు పాలకమండలి చైర్మన్ కొమ్మ మహేశ్వర్ రెడ్డి ఆదివారం వివరణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పాలకమండలి చైర్మన్ మాట్లాడుతూ మహానంది పుణ్యక్షేత్రంలో శిల్పా చక్రపాణి రెడ్డి ఏనాడు రాజకీయాలు చేయలేదని అన్నారు. మహానంది క్షేత్ర పరిధిలోని సుబ్బరాయుడు కు చెందిన బార్బర్ షాపును తొలగించడంలో ఎమ్మెల్యే ప్రమేయం లేదని, అభివృద్ధిలో భాగంగానే పాలకమండలి ఆదేశాలతో తొలగించారని తెలిపారు. 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహానంది పుణ్యక్షేత్రంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆధ్వర్యంలో చాలా అభివృద్ధి పనులు చేశామన్నారు. వైసీపీ నాయకులు క్షేత్రంలో బాడుగలు కట్టకుండా పెండింగ్లో ఉంచారని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అనడం చాలా హాస్యాస్పదమని, బాడుగల విషయంలో ఎవరివి కూడా పెండింగ్ బకాయిలు లేవని తెలిపారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే వాడిన భాషా పదజాలం చాలా దారుణంగా ఉందని, సమాజానికి చాలా ఆదర్శంగా నడవాలని సలహా ఇవ్వడం జరిగింది. క్షేత్ర పరిధిలోని తోపుడు బండ్లు, చిన్న అంగల్ల వారికి కార్తీక మాసం ముందు అభివృద్ధిలో భాగంగా తీసివేయాలని నోటీసులు ఇవ్వడం జరిగిందని, కానీ ఆ అంగళ్లవారు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డిని మాకు ఇంకా నెల సమయం కావాలని కోరడంతో, ఎమ్మెల్యే సమయం ఇచ్చారన్నారు. ప్రస్తుతం కూడా దుకాణ యజమానులు శివరాత్రి వరకు గడువు కావాలని కోరడంతో, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఒప్పుకున్నారన్నారు. క్షేత్ర పరిధిలోని ఒక హోటల్ గురించి మాజీ ఎమ్మెల్యే ప్రస్తావించారు. ఆ హోటల్ 2015 సంవత్సరంలో మీ టిడిపి ప్రభుత్వం హయాంలో ఇచ్చారని, ఆ సమయంలో హోటల్ కొలతలు కొలవలేదా విమర్శించారు. క్షేత్రానికి సంబంధించిన పొలాల కౌలులు టిడిపి వారు చాలా మటుకు పెండింగ్లో ఉంచారని, మీరు చొరవ తీసుకొని ఇప్పించగలరని కోరడం జరిగింది. ఈ సందర్భంగా తోపుడుబండ్ల యజమానులు మాట్లాడుతూ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మా దుకాణాలకు కార్తీక మాసం వరకు గడువిచ్చారాని, అదేవిధంగా మాకు శివరాత్రి ఉగాది వరకు సీజన్ కావున ఎమ్మెల్యేను ఇంకా గడువు కోరడం జరిగిందని, దానికి కూడా ఎమ్మెల్యే సానుకూల స్పందించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. ఈ సందర్భంగా తోపుడు బండ్లు, చిన్న అంగళ్ళ యజమానులు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఒంటెద్దు వీరారెడ్డి, భూమా సుబ్బారామయ్య, మహానంది నాయకులు సాంబిరెడ్డి, జై సింహా రెడ్డి, తోపుడుబండ్ల యజమానులు పాల్గొన్నారు.

బతుకమ్మ 2024 క్యాలెండర్ ఆవిష్కరణ

- ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

టీ మీడియా, జనవరి 7, గోదావరిఖని :

ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలుస్తూ బతుకమ్మ ఛానల్ మంచి వార్తలను అందిస్తూ అందరి మదిలో నిలువాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆశీర్వదించారు. గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బతుకమ్మ ఛానల్ నూతన సంవత్సర క్యాలెండర్ 2024 ను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, అయన సతీమణి మనాలీ ఠాకూర్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మీడియా ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తిచూపుతూ, ప్రభుత్వం తీసుకువస్తున్న పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముందుండాలని కోరారు. అలాగే వార్త సేకరణలో ముందుభాగాన నిలుస్తున్న బతుకమ్మ ఛానల్ రిపోర్టర్ నాగరాజును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు మహంకాళి స్వామి, ముస్తఫా, మడిపెల్లి మల్లేష్,మారెల్లి రాజిరెడ్డి, బతుకమ్మ ఛానల్ రిపోర్టర్ లు కంది నాగరాజు, మధుకర్ గౌడ్, తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా శ్రీరాముని మహా కాలష శోభయాత్ర

టీ మీడియా, జనవరి 7, గోదావరిఖని :

ఏన్టీపీసీ శ్రీ లక్ష్మీగణపతి సహితపాటి వీర అభయాంజనేయ స్వామి దేవాలయం నుండి ఆదివారం అయోధ్య బాల రాముడి అక్షంతలు శాంతి నగర్, సంజయ గాంధీ నగర్, రాజీవునగర్, ఇందిరా నగర్ లలో దేషిణేని అరవింద్, కౌశిక్,మణి కంఠ, సాయి తరుణ్ రెడ్డి, మసిపెద్ది రవీందర్ రావు, మేకల అవినాష్ యాదవ్,తాటి కొండ రాజు, సాయి రెడ్డి,కట్ల రాజు, రోహిత్, ప్రణీత్ రావు, నవాబ్, మధు, అభినవ్ శర్మ,మధు రాజేంద్రప్రసాద్ శర్మ చే ప్రతి ఇంటికి పంపిణీ చేయడం జరిగింది.

ఉచిత కంటి వైద్య శిబిరం

టీ మీడియా, జనవరి 7, మహానంది:

మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని గ్రామీణ వైద్యులు రాంప్రసాద్ ఆధ్వర్యంలో రాయలసీమ కంటి హాస్పటల్ వారు అంకాలమ్మ గుడి నందు ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. డాక్టర్ హారిక, డాక్టర్ కావ్య రెడ్డి కంటి వైద్య శస్త్ర నిపుణులు ఈ వైద్య శిబిరం నందు ఉచితంగా వందమందికి కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో 40 మందికి ఉచితంగా ఆరోగ్యశ్రీ ద్వారా కంటి ఆపరేషన్ నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తామని తెలిపారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- నలుగురి నిందితుల అరెస్ట్, 17వేల నగదు స్వాధీనం

టీ మీడియా, జనవరి 7, జవహర్ నగర్ :

బహిరంగ ప్రదేశాల్లో నిబంధనలకు విరుద్ధంగా పేకాట ఆడుతున్న స్థావరాలపై జవహర్ నగర్ పోలీసులు దాడి చేసి 7సెట్ల పేక ముక్కలు, 17 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్నగర్లోని డెంటల్ కాలేజీ సమీపంలో బంహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. నలుగురు నిందితులైన దున్నపోతుల శేఖర్(23), సాయికుమార్(21), ఎర్రవల్లి సాయిప్రకాష్(28), మల్లాపురం శ్రీను (24) అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఘన సన్మానం

- జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య

టీ మీడియా, జనవరి 7, జవహర్ నగర్ :

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య కలిసి ఘనంగా సన్మానించారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఐలయ్యకు సన్మానం చేశారు. ఈ మేరకు బీర్ల ఐలయ్యను మేయర్ కావ్య కలిసి శు భాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ యువజన విభాగం అధ్యక్షుడు భార్గవ్ రామ్, కురుమసంఘం రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ లో దుర్ఘటన

- లారీ ఢీకొని ఒకరు మృతి, మరొకరికి తీవ్రగాయాలు

టీ మీడియా, జనవరి 7, జవహర్ నగర్ :

డం

జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

టీ మీడియా, జనవరి 7, రేవల్లి : మండల పరిధిలోని నాగపూర్ గ్రామంలో ఆదివారం జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ ఎంపిటిసి నాగం కరుణాకర్ రెడ్డి, క్రీడ నిర్వాహకుడు నాగం కృష్ణారెడ్డి కలిసి రిబ్బన్ కత్తిరించి పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ 2005 సంవత్సరంలో గ్రామ యువకుడు భాస్కరాచారి స్మారకార్థం ప్రారంభమైన ఈ క్రీడా పోటీలు ప్రతి సంవత్సరం విజయవంతంగా కొనసాగుతూ 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్నవి, ఈ పోటీలు గ్రామానికి ఎంతో పేరు తెచ్చిందని చెప్పారు, గత మూడు సంవత్సరాలుగా నాగం నిరంజన్ రెడ్డి స్మారకార్థం నిర్వహిస్తున్నా ఆయన ముగ్గురు కుమారులు నాగం శ్రీనివాస్ రెడ్డి, నాగం రాజారెడ్డి, నాగం కృష్ణారెడ్డి , వారు మాట్లాడుతూ నాగపూర్ గ్రామంలో ప్రతి సంక్రాంతి పండుగకు ఈ క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తమ తండ్రి స్మారకార్థం గత మూడు సంవత్సరాలుగా తమ వంతు బహుమతి ప్రధానం చేస్తున్నామని ఈ అవకాశం కల్పించిన గ్రామస్తులకు, క్రీడాకారులకు, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సంవత్సరం 28 క్రికెట్ జట్లు పోటీలో పాల్గొంటున్నాయని వాటి మధ్య న్యాయబద్ధంగా పోటీలు నిర్వహిస్తారు. గెలిచిన వారికి ప్రథమ బహుమతి విజేతకు 30,116/- రూపాయలు అందజేయడం జరుగుతుందని కృష్ణారెడ్డి చెప్పారు. %ఎ%ఈ సందర్భంగా పోటీ నిర్వాహకులు మాట్లాడుతూ ద్వితీయ బహుమతి విజేతకు 15116/- రూపాయలు ఎండి మహమ్మద్ ఇస్తారని చెప్పారు. క్రీడా సౌకర్యాల కల్పనలో లోడే శ్రీశైలం క్రికెట్ మ్యాట్ ఇప్పించాలని కోరారు. ఇతర అవసరాల నిమిత్తం విజన్ గ్రూప్ చైర్మన్ నాగం తిరుపతిరెడ్డి 10000 రూపాయలు అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగం ప్రతాపరెడ్డి, నాగం తిరుపతిరెడ్డి, లోడే రఘు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ఎం మధుకర్ రెడ్డి, ఎం మనోహర్ రెడ్డి, రాకేష్ రెడ్డి, గణేష్ రెడ్డి, రాజేష్ రెడ్డి, రామ్ రెడ్డి, రామాచారి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన గంగవరం రామకృష్ణారెడ్డి

టీ మీడియా, జనవరి 7, వనపర్తి బ్యూరో : తెలంగాణ రికగ్నైజుడు స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ నూతన కమిటీకి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన సాదుర్ల మధుసూదన్ కి శుభాకాంక్షలు తెలియజేసిన వనపర్తి జిల్లా ట్రాస్మా కమిటీ, వారిలో వనపర్తి మాజీ అధ్యక్షుడు గంగవరం రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి రాఘవేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు జోయబ్ హుషన్ సెక్రటరీ గౌతమ్ కుమార్, కోశాధికారి అబుబాకర్, ఈ సి నంబర్స్ చంద్రశేఖర ఆచారి, పాపయ్య నాయుడు, కర్ణాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటాం

టీ మీడియా, జనవరి 7, పెద్దపల్లి : పెద్దపల్లి పట్టణంలోని నందన గార్డెన్ లో ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞత సభ ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు,రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి తెలంగాణ ఉద్యమకారునికి న్యాయం జరిగే విధంగా చూస్తామని అన్నారు. పార్టీలకు అతీతంగా ఏ ఉద్యమకారుడైన తనను సంప్రదించవచ్చా అని తెలిపారు. కొంతమందికి ఇంకా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కేసులు వల్ల ఇబ్బందులు పడుతున్నారని వారికోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రానికి లేఖ రాసి కేంద్రం పరిధిలో ఉన్న కేసులను కొట్టివేసే విధంగా చూస్తామని అన్నారు. ఈ ఎన్నికలలో ఉద్యమకారుల కృషి మరువలేదుదని ప్రభుత్వం ఏర్పాటులో వారి పాత్ర కీలకమని తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న ఉద్యమకారులందరికి న్యాయం జరిగే విధంగా చూడాలని కేవలం ఎఫ్ఐఆర్ కాపీలు ఉన్నవారికి మాత్రమే కాకుండా అందరికీ న్యాయం జరిగే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులను స్వతంత్ర సమరయోధులకు గుర్తించి జూన్ 2న సన్మానం చేయాలని గుర్తింపు పత్రాలు అందజేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని వేసి ఉద్యమకారులను గుర్తించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమకారులు అందరికీ అండగా ఉంటామని భవిష్యత్తులో వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ ఐక్యతతో ముందుకు సాగుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు, నాయకురాళ్లు, కళాకారులు, మేధావులు, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

- పాల్గొని బహుమతులు అందజేసిన పెద్దపెల్లి ఎమ్మెల్యే

టీ మీడియా, జనవరి 7, పెద్దపల్లి : పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెద్దపల్లి జిల్లా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమం లో పాల్గొని గెలుపొందిన జట్లకు, మొదటి బహుమతి గోదావరిఖని మరియు ద్వితీయ బహుమతి పెద్దపల్లి జట్లకి బహుమతులు అందజేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామరావు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్లకు 14 మండలాల నుంచి జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీలో గోదావరిఖని జట్టు ప్రథమ స్థానం పెద్దపల్లి జట్టు ద్వితీయ స్థానం సాధించగా పలువురు క్రీడాకారులు తమ ప్రతిభతో మెడల్స్ సాధించుకున్నారు. స్వర్ణకార సంఘం అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు రంగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీ రామోజు రాజు, కేంద్ర సెన్సార్ బోర్డ్ సభ్యులు శ్రీ రంగు భాస్కర చారి, తాసిల్దార్ కత్రోజు రమేష్, స్వర్ణకార సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బసవపాత్రుని వెంకట నరసయ్య, రాష్ట్ర నాయకులు రామ్ నరసయ్య, కట్టరాజనం రంగు శ్రీనివాస్, కందుకూరి ప్రకాష్ రావు పెద్దన్న, గడ్డం వెంకటేశ్వర్లు, దేవరకొండ వెంకటేశ్వర్లు, దేవరకొండ రాజు, పెద్దపల్లి గోదావరిఖని బులియన్ అధ్యక్షులు కట్ట సదానందం, గుగ్గిల రవీంద్ర చారి, పెద్దపల్లి పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు విజయగిరి శ్రీనివాస్ తో పాటు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా బాలికలకు నాన్ స్టాక్ వెపన్స్ వితరణ

- యువ శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు

టీ మీడియా, జనవరి 7, వనపర్తి బ్యూరో : ఘన్ పూర్ మండల కేంద్రం కేజీవీబీ స్కూల్ (తెలుగు %డ% ఇంగ్లీష్ మీడియం) విద్యార్థులకు ఖేలో ఇండియా ఉమెన్స్ కిక్ బాక్సింగ్ సెలక్షన్ జరిగింది. ఈనెల 20 ,21వ తేదీల్లో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించబోయే అటువంటి ఖేలో ఇండియా ఉమెన్స్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ కేజీవీబీ (తెలుగు %డ% ఇంగ్లీష్ మీడియం) స్కూల్ నుండి 35 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు యువ శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు నాన్ స్టిక్ వెపన్స్ అందజేయడం జరిగింది. ప్రస్తుత రోజులలో ఆడపిల్లలకు ఆత్మ రక్షణ చాలా అవసరమని దానికి సంబంధించి సెల్ఫ్ డిఫెన్స్ కరాటే ద్వారా మాత్రమే సాధ్యమని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధుసూచించారు. ఎంపికైన విద్యార్థులను వనపర్తి జిల్లా గోజూరియో కరాటే అండ్ కిక్ బాక్సింగ్ అకాడమీ మాస్టర్ కరాటే శేఖర్ యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు విద్యార్థులను అభినందించారు.

సంక్రాంతి సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీక

టీ మీడియా, జనవరి 7, వనపర్తి బ్యూరో : సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం 13వ వార్డు కాలనీలో ముగ్గుల పోటీ పానుగంటి సరళ సత్యనారాయణరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా స్థానిక కౌన్సిలర్ పుట్టపాకల మహేష్ అలాగే ముగ్గుల పోటీ జడ్జిగా ఆత్మకూరు టీచర్ అనురాధ పాల్గొని బహుమతులు ఇవ్వడం జరిగింది. ఇటీ కార్యక్రమంలో కాలనీవాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మహేష్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఈ పోటీలు మహిళలో ఐక్యత పెంచుతాయని అన్నారు.

అనుకున్నదొక్కటి.. అయినది ఒక్కటి

- పార్టీ మారిన పాలమూరు నేతల్లో ఆవేదన
- ఎన్నికల ముందువలసలు
- కాంగ్రెస్‌ను కాదని కారెక్కితే ఆగమయినం



టీ మీడియా, జనవరి 7, వనపర్తి బ్యూరో : అనుకున్నదొక్కటి.. అయినది ఒక్కటి అన్న చందంగా ఉంది పాలమూరులో పార్టీ నేతల పరిస్థితి ఉంది. ఎన్నికల ముందు నాటి అధికార బీఆర్ఎస్ లో చేరిన నేతలు నేడు ఆందోళనలో మునిగిపోయారు. అభ్యర్థుల ప్రకటన, ఇతర అవకాశాల కోసం కాంగ్రెస్, బీజేపీని వీడి బీఆర్ఎస్ లో చేరితే ఎన్నికల తీర్పు అవాక్కు అయ్యేలా చేసింది. ఎన్నికల ముందు ప్రతిపక్షంలో ఉన్నవాళ్లు అధికార పార్టీలోకి వెళ్లి తాజాగా మళ్లీ ప్రతిపక్షంలో పడిపోయారు. నాడు అధికారంలో ఉన్నవాళ్లు ప్రతిపక్షంలోకి వెళ్లి మళ్లీ అధికారంలోకి వెళ్లారు. ఎన్నికల పండుగ ముగిసింది. కొత్త ప్రభుత్వం ఏర్పడింది. ఇక ఎన్నికల ముందు నేతలు తీసుకున్న నిర్ణయాలు కొంతమందిని ముందుకు నడిపిస్తే మరికొంత మందిని అగాథంలో పడేసాయి. టికెట్ దక్కలేదని కొందరు, రాజకీయ అవకాశాల కోసం మరికొందరు వివిధ పార్టీలను వదిలి బీఆర్ఎస్ లో చేరారు. అయితే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ ను కాదనీ కాంగ్రెస్ కు పట్టం కట్టడంతో పార్టీ మారిన నేతలు ఇప్పుడు ఆందోళనలో మునిగిపోయారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్ లో చేరిన ముఖ్యనేతలు ఏం చేయాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు. ఎన్నికల వరకు కాంగ్రెస్ లో పనిచేసి.. ఎన్నికల ముందు అధికారంలోకి వస్తుందనుకున్న బీఆర్ఎస్ లో చేరితే పరిస్థితి తారుమారయ్యిందని ఆయోమయోంలో పడ్డారు. నాడు పదేళ్ల పాటు ప్రతిపక్షానికి పరిమితమయి. ఇప్పుడు కూడా మళ్లీ ప్రతిపక్షంలో చేరామన్న ఫీలింగ్ లో ఉన్నారట నేతలు.

అసెంబ్లీ ఎన్నికల ముందు ఉమ్మడి పాలమూరు జిల్లాలో అన్ని పార్టీల్లోకి నేతల వలసలు కొనసాగాయి. ముఖ్యంగా కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లోకి పలువురు కీలక నేతలు జంప్ అయ్యారు. రాజకీయ కురువృద్ధుడు నాగం జనార్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, టీడీపీ సినీయర్ నేత రావుల చంద్రశేఖర్ రెడ్డి, మరికొంతమంది ఓ స్థాయి పట్టున్న నేతలు కారెక్కారు. కాంగ్రెస్ లో అసంతృప్తిని అసరా చేసుకొని వీరందరిని గులాబీ పార్టీ చేర్చుకుంది. ఎంతో కొంత ఓటు బ్యాంకు అభ్యర్థులకు కలసివస్తుందని భావించి.. అధికారంలోకి వచ్చాక తగిన అవకాశాలు కల్పిస్తామని హామి సైతం ఇచ్చింది బీఆర్ఎస్ అధిష్టానం. కుమారుడి రాజకీయ భవిష్యత్, కాంగ్రెస్ లో చేరిన కూచుకుళ్ల కుటుంబంపై కోపంతో నాగం జనార్ధన్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే కుమారుడు రాజకీయ భవిష్యత్ కు బాటలు వేసే అవకాశం వస్తుందని భావించారు. ఇక మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ కాంగ్రెస్ పార్టీ నుంచి జడ్చర్ల, నారాయణ పేటలో ఎదో ఒక టికెట్ వస్తుందని అశించి భంగపడ్డారు. దీంతో ఆయన అసంతృప్తిని బీఆర్ఎస్ అక్కున చేర్చుకొని పార్టీలో చేర్చుకుంది. మరోవైపు బీజేపీలో కొనసాగుతున్న మాజీ మంత్రి పీ చంద్రశేఖర్ సైతం కమలం వీడి గులాబీలో చేరాడు. వీరితో పాటు పలువురు మైనారిటీ నేతలు సైతం మళ్లీ అధికారంలోకి బీఆర్ఎస్ వస్తుందన్న భావనతో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు.

ఓటమితో మదనపడుతున్న నేతలు:

ఇక్కడి వరకు బాగానే ఉన్నా ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది. అందులో ఉమ్మడి పాలమూరు జిల్లాలో 14సీట్లకు గాను 12సీట్లను కైవసం చేసుకొని తుఫాన్ సృష్టించింది. అయితే ఈ తుఫాన్ లో బీఆర్ఎస్ అభ్యర్థులే కాదు ఎన్నికల ముందు కొండంత ఆశతో పార్టీ మారిన నేతలు సైతం గల్లంతయ్యారు. నాడు ప్రతిపక్షంలోనే ఉండి.. నేడు ప్రతిపక్షానికే పరిమతమయ్యామనే బాధలో ఉన్నారట. ఇప్పటికిప్పుడు భవిష్యత్ పై ఎలాంటి ఆలోచన చేయని నేతలు పార్టీ ఓటమిపైనే మదనపడుతున్నారట. కొంతమంది నేతలు అయితే పార్టీ మారడం తప్పుడు నిర్ణయమేమో అన్న అభిప్రాయాన్ని అనుచరుల వద్ద ప్రస్తావించారట.

కాంగ్రెస్‌లో చేరి అధికారంలో నిలిచి:

బీఆర్ఎస్ లో చేరిన వారి పరిస్థితి ఇలా ఉంటే కాంగ్రెస్ లో చేరిన వారికి మాత్రం అదృష్టం వరించిందనే చెప్పుకోవచ్చు. ఎన్నికలకు అటు ఇటుగా పార్టీ మారీ కాంగ్రెస్ టికెట్ సంపాదించిన మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణ రెడ్డి, కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి, తుడి మోఘారెడ్డి, యెన్నం శ్రీనివాసరెడ్డిలు ఎన్నికల్లో విజయం సాధించి సంతోషంలో ఉన్నారు. టికెట్ అశించి భంగపడిన మరికొంత మంది నేతలు బుజ్జగింపులకు తలోగ్గి పార్టీ విజయం కోసం పనిచేశారు. అలాంటివారికి నామినేటెడ్ అవకాశాలు కల్పిస్తామని పార్టీ అధిష్టానం ప్రకటించడంతో వారు సైతం ఎదో ఒక అవకాశం వస్తుందనే ఆనందంలో ఉన్నారు. ఏది ఏమైనా పాలమూరు పాలిటిక్స్ చూస్తుంటే ఓడలు బండ్లవుతాయి, బండ్లు ఓడలవుతాయని మరోసారి రుజువు చేస్తున్నాయి.

ఉద్యమకారుల కృతజ్ఞత సభలో పాల్గొన్న పెద్దపెల్లి ఎమ్మెల్యే

టీ మీడియా, జనవరి 7, పెద్దపల్లి: పెద్దపల్లి పట్టణంలోని నందన గార్డెన్స్ లో నిర్వహించిన ఉద్యమకారుల కృతజ్ఞత సభ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ కోసం ఉద్యమకారులు చేపట్టిన ఆందోళనల, పోరాటాల ఫలితంగానే ఈరోజు తెలంగాణ రాష్ట్రం సహకారం అయింది అని తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు ఉద్యమకారులను పట్టించుకొని పాపనపోలేదు. ఉద్యమ సమయంలో మీ జీవితలను త్యాగం చేసి ప్రజలను ఏకతాటిపై నడిపారు. మరియు తెలంగాణ రాష్ట్రం వస్తే ఉద్యమకారుల జీవితంల్లో వెలుగు వస్తాయి అని అనుకుంటే అన్యాయం మాత్రమే జరిగింది అని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులకు తగిన గౌరవం ఉంటుందన్నారు. మీ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తాం అని అలాగే కాంగ్రెస్ పార్టీ అంటేనే ఉద్యమకారుల పార్టీ మరియు ఉద్యమసమయంలో మీపై ఉన్న కేసులను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినా వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీపై ఉన్న కేసులను ఎత్తివేయడం త్వరలో మిగితా కేసులను కూడా ఎత్తివేస్తాం అని అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు అండగా ఉంటుంది అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలలో ఉద్యమకారులను పెద్ద పీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యమకారుల సంఘం చైర్మన్ సీమ శ్రీనివాస్, గుండేటి ఐలయ్య యాదవ్, పార్లమెంట్ కన్వీనర్ బత్తుల శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, మాడ నారాయణ రెడ్డి, పిడి కృష్ణ, ఆంజనేయ రావు, కళాకారులు తూముల రాజయ్య, ఈర్ల సురేందర్, మశ్రత్, ధనుంజయ్, చంద్రకళ పెద్దపల్లి పార్లమెంట్ ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అసంఘటిత కార్మికులు తప్పనిసరిగా వైద్య ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

- షేక్ సైదా

టి మీడియా, జనవరి 7, హుజూర్ నగర్ : భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులులి హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని భవన నిర్మాణ కార్మిక సంఘం అసంఘటిత కార్మికులకు హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ సైదా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ సిఎస్ సి మెడికల్ ఫ్రీ హెల్త్ క్యాంప్ హుజూర్నగర్ పట్టణంలోని టౌన్ హాల్లో ఆదివారం నిర్వహించడం జరిగింది. మెడికల్ ఫ్రీ క్యాంపు జిల్లా కోఆర్డినేటర్ జెల్ల తారకరత్న బి రాకేష్ ఎం శ్రీనివాస్ వారి సిబ్బందితో ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు 100 రకాలకు పైగా, రక్త మూత్ర పరీక్షలతోపాటు గుండె, ఊపిరితిత్తులు, కళ్ళు వినికిడి, పరీక్షలు లేబర్ కార్డు కలిగి ఉన్న కార్మికులకు చేయడం జరిగింది. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ... భవన నిర్మాణ కార్మిక సంఘం నుండి ప్రతి అసంఘటిత కార్మికుడు కార్మికురాలు లేబర్ వెల్ఫేర్ బోర్డుకార్డు తప్పనిసరిగా పొంది, ప్రతి ఒక్క కార్మికుడు ఈ ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు లేబర్ వెల్ఫేర్ బోర్డు ద్వారా నిర్వహించే క్యాంపు ల ద్వారా తప్పనిసరిగా చేయించుకోవాలని, ఈ యొక్క అవకాశాన్ని ప్రతి ఒక్క కార్మికుడు వినియోగించుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా హుజూర్నగర్ డివిజన్ ఆర్ఎంపీల సంఘం అధ్యక్షుడు షేక్ మన్సూర్ అలీ పాల్గొని మాట్లాడుతూ.. కార్మికులకు ఫ్రీ హెల్త్ చెకప్ కార్యక్రమం చేపట్టడం చాలా అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్క కార్మికుడికి హెల్త్ చెకప్ జీవితంలో చాలా అవసరమని అన్నారు. హుజూర్నగర్ గౌడ సంఘం అధ్యక్షులు వల్లపు దాస్ కృష్ణ మాట్లాడుతూ.. కార్మికులందరికీ ఫ్రీ హెల్త్ చెకప్ నిర్వహించటం కార్మిక సంఘం నాయకులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం హర్షనీయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు బంక శ్రీనివాస్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి వినాయకరావు, కోశాధికారి ఏలియా పెద్దబ్బాయి, అయితగాని నరసింహారావు, మన్యం సైదులు, నరేష్ మేస్త్రి రాడ్ బెండింగ్ శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొని ఫ్రీ క్యాంపులో పాల్గొన్న వైద్య ఉచిత పరీక్షల కొరకు వచ్చిన కార్మికులకు భవన నిర్మాణ కార్మిక సంఘం పరంగా సహాయ సహకారాలు అందించారు

స్నేహానికి మించిన ఆస్తులు లేవు

- కలిసి నడుద్దాం సమాజానికి సేవ చేద్దాం
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

టీ మీడియా, జనవరి 7, వనపర్తి బ్యూరో : పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలోని తన నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన 1987-88 పదవ తరగతి తన బ్యాచ్ మెంట్స్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్తులు ఎన్ని ఉన్నా ఆత్మీయులెందరున్న స్నేహబంధం ముందు ఏవి సాటి రావని బాల్య మిత్రుల బంధం కలకాలం బలంగా ఉంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి పేర్కొన్నారు. బాల్యంలో ఎలాంటి రాగద్వేషాలు లేకుండా కలిసికట్టుగా ఉండే వాళ్ళమని భవిష్యత్తులో ఎన్ని పరిచయాలు ఏర్పడిన బాల్యమిత్రులు మాత్రం చిరస్థాయిగా గుర్తిండి పోతారని ఆయన అన్నారు. వనపర్తి ఎమ్మెల్యేగా పోటీ చేసిన తనకు అందించిన సహకారం చేసిన సేవ ఎంతో గొప్పదని అలాంటి నా బాల్య మిత్రులను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మిత్రులందరితో కలిసి ఆయన భోజనం చేశారు. అనంతరం మిత్రులందరికీ ఒకరికొకరు పరిచయ కార్యక్రమం చేపట్టి శాలువాలతో పూలమానులతో ఎమ్మెల్యేలు సత్కరించారు. తాము బతికున్నంత కాలం అందరం కలిసికట్టుగా ఉంటామని ఎవరికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందరం స్పందించి అండగా నిలబడదామని మిత్రులందరూ నిర్ణయం తీసుకున్నారు.

శ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జెండా పండుగ మహోత్సవం

టి మీడియా, జనవరి 7, హుజూర్ నగర్ రూరల్ : సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం వేపలసింగారం గ్రామంలో త్వరలో నిర్మాణం చేపట్టబోయే కార్యక్రమంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా ద్విగివిజయంగా పూర్తి కావాలని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నిర్మాణానికి అందరి సహాయ సహకారాలు కోరుతూ.. విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బ్రహ్మం గారి జెండా పండుగ వేదబ్రాహ్మణు చే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికి విశ్వబ్రాహ్మణ కమిటీ వారు ధన్యవాదాలు తెలియజేసినారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరూ దేవాలయ నిర్మాణానికి మావంతు సహాయ, సహకారాలు అందజేస్తామని గ్రామ పెద్దలు, ప్రజలు తెలియజేశారు.

రక్తదానం చేసిన జర్నలిస్టు

టీ మీడియా, జనవరి 7, రేవల్లి : ఆంధ్రజ్యోతి జర్నలిస్టు గంధం దినేష్ మొదటిసారి రక్తదానం చేశారు. ఆదివారం తన చిన్న కుమారుడు గంధం జస్వంత్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆంధ్రజ్యోతి వనపర్తి టౌన్ రిపోర్టర్ గంధం దినేష్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో గల రక్తనిధి కేంద్రంలో స్వచ్ఛంద రక్తదానం చేశారు. రక్తదానం చేయడం అంటేనే ఆపత్కాల సమయంలో ఉన్న మరొకరికి ప్రాణదానం చేయడమేనని, జన్మదినాలను హంగు ఆర్భాటాలతో కాకుండా సేవా దృక్పథంతో మన తోటి వారికి సహాయం చేయాలనే ఉద్దేశంతో రక్తదానం చేసినట్లు రిపోర్టర్ దినేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులతోపాటు ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గంధం నాగరాజు, రక్తనిధి కేంద్ర టెక్నీషియన్ మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులతో వైభవంగా ముత్యాల ముగ్గుల పోటీలు

టీ మీడియా, జనవరి 7, వనపర్తి బ్యూరో : ఏబీఎన్ ఆంధ్రజ్యోతి నిర్వహించిన కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీలకు మహిళల నుండి విశేష ఆదరణ లభించింది. ఆదివారం జిల్లా కేంద్రంలోని వెంగళరావు నగర్ కాలనీ పబ్లిక్ పార్క్ లో నిర్వహించిన ఈ పోటీలకు స్పాన్సర్లుగా ఎయిమ్స్ విద్యాసంస్థలు బెంగుళూరు, రియల్ పార్టనర్ గా స్వర్గసీమ సుకేతన, జిల్లా స్థాయి పోటీలకు శ్రీ గురు రాఘవేంద్ర ట్రేడర్స్, శ్రీరామ టాకీస్ ప్రక్కన, వనపర్తి వారు వ్యవహరించారు. చిన్నారులు